# బైకును ఢీకొన్న వాహనం

## ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం

**మెదక్,డిసెంబర్13:** జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట హైవేపై వెళ్తున్న బైక్ ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. చనిపోయిన వారి వివరాలు.. కూర్మ లింగయ్య (45), సాయవ్వ(40), సాయిలు (18), మానస(8). మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగి గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. రేపు (ఆదివారం) జరగబోయే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి తమ స్వగ్రానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. గతంలో కూడా పెద్దశంకరంపేటలో రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## గోదావరి నదీ పుష్కరాలకు ముహూర్తం ఖరారు



గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26 నుంచి ప్రారంభం కానున్నాయి. 2027 జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకూ 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు జరగనున్నాయి.

**పుష్కరాలు ప్రారంభం రోజు : 2027 జూన్ 26**

**పుష్కరాలు చివరి రోజు : 2027 జూలై 7**

పురాణాల ప్రకారం గోదావరి పుష్కరాలు ప్రతి 12 ఏళ్లకు ఒకసారి జరుగు మహోత్సవం. బృహస్పతి గ్రహం కర్కాటక రాశిలో ప్రవేశించినప్పుడు గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఈ కాలంలో గోదావరి నదిలో స్నానం చేయడం.. పూర్వీకులకు పిండప్రదానం చేయడం.. అత్యంత పవిత్రంగా భావిస్తారు. లక్షలాది భక్తులు నది తీరాలకు చేరుకుని స్నానాలు, దానాలు, పూజలు నిర్వహిస్తారు.

సంపుటి : 1 | సంచిక : 106 | ఆదివారం 14-12-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.





# కేరళలో కమల వికాసం

- **తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో తొలిసారి బీజేపీ విజయం**
- **101 వార్డుల్లో 50 స్థానాలు కైవసం**
- **ఇది సరికొత్త చరిత్ర ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** కేరళలో కమలం వికసించింది!. దాదాపు 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయాల్లో తొలిసారి బీజేపీ ఇక్కడ భారీ విజయాన్ని నమోదు చేసింది. తాజాగా జరిగిన తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో 101 వార్డులకుగాను 50 స్థానాలు దక్కించుకుని కార్పొరేషన్‌పై కాషాయ పతాకాన్ని ఎగురవేసింది. వాస్తవానికి కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ప్రాతినిధ్యం వహిస్తున్న తిరువనంతపురం పార్లమెంటు స్థానంలోనే కార్పొరేషన్ పరిధి ఉంది. అలాంటి చోట బీజేపీ భారీ విజయం నమోదు చేయడం విశేషం. అధికార కూటమి లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్(ఎల్‌డీఎఫ)కు ఈ ఎన్నికల్లో ప్రజలు భారీ ఓటమిని కట్టబెట్టారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ విజయం ఆ పార్టీలో మరింత జోష్ పెంచింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ఊహించని విధంగా 50 వా ర్డుల్లో విజయం దక్కించుకోవడం పట్ల కూటమి నేత లు హర్షం వ్యక్తం చేశారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఒక సీటును, దాదాపు ఐదేళ్ల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక స్థానాన్ని మాత్రమే బీజేపీ కైవసం చేసుకుంది. అలాంటి పరిస్థితి నుంచి తిరువనంతపురం కార్పొరేషన్‌లో పాగా వేసే వరకు చేరుకోవడం గమనార్హం. కాగా, తాజా ఎన్నికల్లో.. ఎన్డీయే 50 స్థానాల్లో గెలవగా ఎల్‌డీఎఫ్ 29, యూడీఎఫ్ 19 వార్డులకే పరిమితమయ్యాయి. మరో రెండు చోట్ల స్వతంత్రులు విజ యం దక్కించుకున్నారు. మరోవైపు, ఎర్నాకుళం కార్పొరేషన్‌ను కూడా ఎన్డీయే కైవసం చేసుకుంది.

**మార్పునకు సంకేతం: శశిథరూర్**

కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ.. కేరళ రాజకీయాల్లో ఇది గణనీయమైన మార్పునకు సంకేతమని అభివర్ణించారు. కాంగ్రెస్, యూడీఎఫల తరఫున విజయం దక్కించుకున్న కార్పొరేటర్లకు శుభాకాంక్షలు చెబుతూనే బీజేపీ సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ప్రజల ఆకాంక్షలకు ఈ ఎన్నికలు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. కాగా, వక్ఫ్ భూముల వివాదంతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఎర్నాకుళం జిల్లాలోని 'మునంబం' వార్డును కూడా బీజేపీ దక్కించుకుంది. 2019 నుంచి ఈ ప్రాంతం హాట్ టాపిక్‌గా మారింది. ఇక్కడి 404 ఎకరాల భూమిని కేరళ వక్ఫ్‌బోర్డు తమ ఆస్తిగా ప్రకటించుకుంది. దీంతో ఇక్కడ నివసిస్తున్న 500 మత్స్యకార కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

**స్థానికంలో 'యూడీఎఫ్' స్వీప్**

కొచ్చి: కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి మెజారిటీ బ్లాక్ పంచాయతీలను దక్కించుకుంది. అధికార ఎల్‌డీఎఫ్ కూటమి రెండో స్థానంలో నిలవగా ఎన్డీయే కూడా సత్తా చాటుతోంది. శనివారం రాత్రి కడపటి వార్తలు అందేసరికి యూడీఎఫ్ 82, ఎల్‌డీఎఫ్ 65 బ్లాక్ పంచాయతీలను సొంతం చేసుకున్నాయి.

# నూతన సీఐసీగా రాజ్‌కుమార్ గోయల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) కొత్త చీఫ్‌గా న్యాయ శాఖ మాజీ కార్యదర్శి, 1990 బ్యాచ్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజ్‌కుమార్ గోయల్ నియమితులయ్యారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మందిని కమిషనర్లుగా ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీరిలో సీనియర్ జర్నలిస్టులు పీఆర్ రమేశ్, అశుతోష్ చతుర్వేది, రైల్వే బోర్డు మాజీ చైర్‌పర్సన్ జయవర్మ సిన్హా, సామాజిక న్యాయం, సాధికారత మాజీ కార్యదర్శి సురేంద్ర సింగ్ మీనా, మాజీ ఐపీఎస్ అధికారి స్వాగత్ దాస్, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కుశ్వంత్ సింగ్ సేథి, పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) సభ్యురాలైన (లీగల్) ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుధారాణి రేలంగి, రిటైర్డ్ ఐఏఎస్ సంజీవ్ కుమార్ జిందాల్ ఉన్నారు.

# రాహుల్, సిద్ధూ ఇద్దరూ ఇద్దరే

## పనిచేయకుండా ప్రధాని, సిఎం కావాలనుకుంటారు

## పంజాబ్ సిఎం భగవంత్ మాన్ విమర్శలు



**చండీఘడ్,డిసెంబర్13:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు మాజీ క్రికెటర్ నవ్‌జోత్ సింగ్ సిద్ధూలపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఇద్దరు నేతల్లో ఒకే విధమైన సమస్య ఉందన్నారు. వీరు క్షేత్రస్థాయిలో పనిచేయకున్నా ఉన్నత స్థాయి పదవుల కోసం ఆరాటపడుతున్నారని విమర్శించారు. నన్ను ప్రధానమంత్రి చేయండి.. ప్రజల కోసం ఏదో ఒకటి చేస్తా అని రాహుల్ గాంధీ చెబుతుంటారు. కానీ, ముందు మీరు ఏదో ఒకటి చేయండి.. అప్పుడు మిమ్మల్ని ప్రధానిని చేస్తామని ప్రజలు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. నవ్‌జోత్ సింగ్ సిద్ధూతోనూ ఇదే సమస్య. తనను సీఎం చేస్తే పంజాబ్ కోసం ఏదో ఒకటి చేస్తానని అంటున్నారు అని భగవంత్ మాన్ పేర్కొన్నారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సిద్ధూ మంత్రిగా ఉన్నప్పటికీ.. ప్రజా సంక్షేమం కోసం ఏమీ చేయలేదని ముఖ్యమంత్రి మాన్ ఆరోపించారు. ఆ తర్వాత కీలక మంత్రిత్వ శాఖను అప్పగించినప్పటికీ బాధ్యతలు సరిగ్గా నెరవేర్చలేదని విమర్శించారు. దాదాపు ఆరు నెలల పాటు ఆయన శాఖకు చెందిన దస్త్రాలపై సంతకాలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అమరీందర్ సింగ్ చెప్పిన విషయాన్ని మాన్ గుర్తుచేశారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా సిద్ధూను కాంగ్రెస్ ప్రకటిస్తే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటారని ఆయన సతీమణి నవ్‌జోత్ కౌర్ సిద్ధూ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. ఏ పార్టీకి నిధులు సమకూర్చేందుకు తమ వద్ద డబ్బుల్లేవని, తాము అధికారంలోకి వస్తే మాత్రం పంజాబ్‌ను బంగారు రాష్ట్రంగా మారుస్తామని ఆమె చెప్పిన నేపథ్యంలో మాన్ ఈ విమర్శలు చేశారు.

# ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

**మెస్సీతో కలసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్**

**అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం**

**మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సిఎం రేవంత్**

**మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**



**హైదరాబాద్,డిసెంబర్13:** ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా శనివారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చారు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనవడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనవడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు.

# ఇండియా కూటమిని ఏకం చేస్తాం

## ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్



**హైదరాబాద్, డిసెంబరు 13**

ఇండియా కూటమిని ఏకం చేస్తామని సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి ఓటమిపాలైనప్పటికీ తమ పార్టీకి కాంగ్రెసతో సంబంధాలు కొనసాగుతా యన్నారు. కూటమి భాగస్వామ్య పక్షాలను ఏకం చేసేందుకు ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన 'విజన్ ఇండియా ఏఐ సమ్మిట్'కు అఖిలేశ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యూపీ ఎన్నికల జాబితాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎసఐఆర్) కోసం ఉపయోగిస్తున్న మ్యాపింగ్ యాప్‌తో ఓట్లను బీజేపీ తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీకి విరాళాలు ఇచ్చిన కంపెనీ అభివృద్ధి చేసిన యాప్ అది అని అన్నారు. యూపీలో 25 కోట్ల జనాభా ఉందని, కొత్త యాప్‌తో 3 కోట్ల మంది ఓటర్లను తొలగించే ప్రమాదానికి దారితీస్తుందని చెప్పారు.



# నేడు రెండో విడత పంచాయతీ పోరు

## ఉదయం 7 నుంచి పోలింగ్..

**హైదరాబాద్, డిసెంబరు 13**

రాష్ట్రంలోని రెండో విడుత పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరుగనున్నాయి. పోలింగ్ నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. షెడ్యూల్ ప్రకారం రెండో విడుతలో మొత్తం 4,332 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, 415 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. రిజర్వేషన్లు, ఇతర సమస్యలతో 6 గ్రామాల్లో ఎన్నికలు జరగటం లేదు. దీంతో ఆదివారం 3,911 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. బరిలో 13,128 మంది అభ్యర్థులు నిలిచారు. ఈ విడతలో 38,342 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా.. 8,304 స్థానాలు ఏకగీవ్రం అయ్యాయి. 107 వార్డు స్థానాల్లో నామినేషన్లు వేయలేదు. దీంతో 29,903 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానాల్లో 78,158 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఈ దఫాలో 57,22,565 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 193 మండలాల్లో జరిగే రెండో విడత ఎన్నికల కోసం 38,337 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కించి, ఫలితాలను ప్రకటిస్తారు. సాయంత్రం ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారు.కాగా, యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురంలో 9వ వార్డులో పోటీలో ఉన్న వనగంటి లక్ష్మి (42) శనివారం ఉదయం మరణించారు. అయినప్పటికీ ఆదివారం యథావిధిగా ఆ వార్డులో ఎన్నికలు నిర్వహిస్తామని తహసీల్దార్ ఎన్.అంజిరెడ్డి తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యంతో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా?

- 'విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047' వ్యాఖ్యలు
- గురుకులాలు హాస్పిటల్స్‌గా మారుతున్నాయంటూ ధ్వజమెత్తిన మాజీ మంత్రి
- కలుషిత ఆహారం ఘటనపై హరీష్ రావు తీవ్ర విమర్శలు






**హైదరాబాద్, డిసెంబర్ 13**
బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తీసుకుని అస్వస్థతకు గురైన విద్యార్థులను కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ మంత్రి హరీష్ రావు పరామ ర్శించారు. ఈ ఘటనలో అస్వస్థతకు గురైన పలువురు విద్యార్థులు ప్రస్తుతం చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి వైద్యులను హరీష్ రావు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలేరు వెంకటేష్, ముఠ గోపాల్ కూడా ఉన్నారు. విద్యార్థుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో లేదా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షామీర్‌పేటలోని బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నా యని విద్యార్థులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసిన ఘటనను గుర్తు చేస్తూ, అది రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇటీవల మాదాపూర్ చందు నాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు ఆసుపత్రిలో చేరారని, ఇప్పుడు ముషీరా బాద్ నియోజకవర్గంలోని బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులంలో 90 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారని హరీష్ రావు తెలిపారు. ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతున్నా ప్రభుత్వానికి కనీస స్పందన లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రచారం చేస్తున్న 'విజన్ 2047'పై ఘాటు వ్యాఖ్యలు చేసిన హరీష్ రావు, ఇది విజన్ 2047 కాదని, విద్యార్థుల పాలిట 'పాయిజన్ 2047'గా మారిందన్నారు. టీవీ యాడ్లు, పేపర్ యాడ్లలో తెలంగాణ రైసింగ్ అని చెప్పుకుంటున్నారని, కానీ వాస్తవంలో గురుకుల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హాస్పిటల్స్‌లో ఫాలింగ్ అవుతున్నారని అన్నారు. అవినీతిలో, అరాచకంలో, అహంకారంలో మాత్రమే రైసింగ్ కనిపిస్తోందని విమర్శించారు.గురుకులాల్లో పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేసిన హరీష్ రావు, కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో నాణ్యమైన ఆహారం అందేదని గుర్తు చేశారు. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారని, అన్నం సరిగా ఉడకడం లేదని, సరైన భోజనం ఇవ్వడం లేదని విద్యార్థులే చెబుతున్నారని అన్నారు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి హాస్టల్‌కు వెళ్లేందుకు భయపడుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అప్పటివరకు పిల్లలు ఎలా బతకాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఫుట్‌బాల్ ఆడడంలో బిజీగా ఉన్నారని, కోట్ల రూపాయలు ఖర్చు చేసి స్టేడియాలు కట్టించుకుంటున్నారని విమర్శించారు. ఆ డబ్బుతో కనీసం ఒక పూటైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టలేరా అని ప్రశ్నించారు.అలాగే రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, విద్యార్థుల మరణాలు, వివిధ వర్గాల ఉద్యమాలపై స్పందించని నాయకత్వం ఫుట్‌బాల్ మ్యాచ్‌ల కోసం మాత్రం ప్రత్యేక విమానాల్లో వస్తోందని హరీష్ రావు మండిపడ్డారు. కలుషిత ఆహారంతో బాధపడుతున్న విద్యార్థుల కన్నీళ్లను చూడాలని, గురుకులాల్లో పురుగుల అన్నం తింటున్న పిల్లల పరిస్థితిని చూసి అయినా ప్రభుత్వం మేల్కోవాలని డిమాండ్ చేశారు.మొత్తంగా విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని హరీష్ రావు వ్యాఖ్యానించారు. త్రీ ట్రిలియన్ ఎకానమీ, ఫ్యూచర్ సిటీ అంటూ గొప్పలు చెప్పడం కాదని, ముందుగా హాస్టల్ పిల్లలకు పురుగులు లేని నాణ్యమైన ఆహారం పెట్టాలని ఆయన స్పష్టం చేశారు.

# కొన్ని గంటల్లోనే నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి

**దీపిక విజ్ఞప్తికి ఉప ముఖ్యమంత్రి తక్షణ స్పందన**
**గంటల వ్యవధిలోనే అధికారుల చర్యలు**
**తంబలహెట్టి గ్రామానికి రూ.6.2 కోట్ల రోడ్ల మంజూరు**



**మడకశిర, డిసెంబర్ 13**
భారత అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక చేసిన ఒక విజ్ఞప్తికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గంటల వ్యవధిలోనే స్పందించారు. తమ ఊరికి సరైన రోడ్డు సౌకర్యం లేదని దీపిక చెప్పిన వెంటనే, ఆమె స్వగ్రామానికి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ పరిపాలనలో వేగాన్ని చూపించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణ చర్యలు చేపట్టడంతో ఈ ఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం హేమావతి పంచాయతీ పరిధిలోని తంబలహెట్టి గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దీపిక ఇటీవల ఉప ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి వెళ్లే దారులు అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు నిత్య అవసరాలకూ ఇబ్బందులు పడుతున్నారని ఆమె వివరించారు. దీపిక మాటలను గమనించిన పవన్ కల్యాణ్ అక్కడికక్కడే రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఆ హామీ ఇచ్చిన కొద్ది గంటల్లోనే అధికారులను రంగంలోకి దింపిన ఉప ముఖ్యమంత్రి, రోడ్ల పరిశీలన, అంచనాల తయారీకి ఆదేశాలు జారీ చేశారు. హేమావతి నుంచి తంబలహెట్టి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.3.2 కోట్లు, గున్నేహళ్లి నుంచి తంబలహెట్టి వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డుకు రూ.3 కోట్లు అవసరమని అధికారులు నివేదిక సమర్పించారు. ఈ నివేదికలకు వెంటనే ఆమోదం తెలిపిన పవన్ కల్యాణ్, మొత్తం రూ.6.2 కోట్ల నిధులను మంజూరు చేశారు. అడిగిన వెంటనే హామీ ఇవ్వడమే కాకుండా, గంటల వ్యవధిలోనే నిధులు మంజూరు చేయడంపై తంబలహెట్టి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీపిక విజ్ఞప్తితో గ్రామానికి మౌలిక సదుపాయం కలగనుండటంతో ప్రజలు ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## అవకాశం ఇవ్వండి.. గ్రామ అభివృద్ధి చూడండి

**లింగాపూర్ సర్పంచ్ అభ్యర్థి పబ్బల పెద్ద లింగయ్య**



**సిద్దిపేట, డిసెంబర్ 13**
సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలంలోని లింగాపూర్ గ్రామ స్వతంత్ర అభ్యర్థి పబ్బల పెద్ద లింగయ్య, నాకు ఒక్క అవకాశం ఇవ్వండి, గ్రామ అభివ ృద్ధి చేసి చూపిస్తా అని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం కొనసాగిస్తున్నారు. తమకు ఓటు వేస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న ప్రజల వద్దకే వెళ్లి పరిష్కరిస్తారని గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తానంటూ ప్రచారం చేశారు.మీ ఓటు నా బలం, మీరే నా బలగం, అని ఈ నెల 17 జరిగే ఎలక్షన్ లో ఫూట్ బాల్,కు మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్న. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐబొమ్మ రవి కస్టడీలో ఉండగానే 'అఖండ-2' పైరసీ ఎలా?

**సీపీఐ నారాయణ సంచలన ప్రశ్న**

- టికెట్ ధరల దోపిడీపై థియేటర్లకు కట్టడి చేయాలన్న డిమాండ్
- పైరసీకి మూలం వ్యవస్థలోనే ఉందన్న విశ్లేషణ
- అధిక ధరల వల్లే థియేటర్లకు దూరమవుతున్న ప్రేక్షకులు



**హైదరాబాద్, డిసెంబర్ 13**
సినిమా థియేటర్లు, మల్టీప్లెక్స్‌లు మితిమీరిన టికెట్ ధరలు, అధిక ధరలకు అమ్ముతున్న స్నాక్స్‌తో సామాన్యుల జేబులను ఖాళీ చేస్తున్నాయని సీపీఐ నేత నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. ఈ దోపిడీపై ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని థియేటర్ల యాజమాన్యాలను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. నందమూరి బాలక ృష? నటించిన 'అఖండ-2' సినిమా విడుదలైన రోజే పైరసీకి గురైన ఘటనపై నారాయణ మీడియాతో మాట్లాడారు. ఐబొమ్మ రవిని ఉరితీయాలని కొందరు డిమాండ్ చేస్తున్నారని పేర్కొంటూ, అలా చేసినంత మాత్రాన పైరసీ సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేశారు. అసలు నిందితుడు పోలీసు కస్టడీలో ఉండగానే సినిమా ఎలా బయటకు వచ్చిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.
పైరసీకి కారణాలు వ్యక్తులకంటే వ్యవస్థలో ఉన్న లోపాలేనని నారాయణ అభిప్రాయపడ్డారు. టికెట్ ధరలు పెంచుకుంటూ లాభాలు దండుకోవడం సరైన విధానం కాదన్నారు. ప్రేక్షకులపై ఆర్థిక భారం మోపితే వారు ప్రత్యామ్నాయ మార్గాల వైపు మొగ్గు చూపుతారని హెచ్చరించారు. అధిక టికెట్ ధరలే ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేస్తున్న ప్రధాన కారణమని నారాయణ విశ్లేషించారు. సినిమా పరిశ్రమ నిలదొక్కుకోవాలంటే ముందు సామాన్య ప్రేక్షకుడి సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేనిపక్షంలో పైరసీ వంటి సమస్యలు మరింత పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# కానిస్టేబుల్ నియామక పత్రాల పంపిణీకి సర్వం సిద్ధం


**ఈ నెల 16న మంగళగిరిలో కార్యక్రమం**
**ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా నియామక పత్రాలు**
**ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి అనిత**



**మంగళగిరి, డిసెంబర్ 13**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూత నంగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈ నెల 16వ తేదీన నియామక పత్రాలు అందజేయను న్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులకు ఇది ఒక స్మరణీయ ఘట్టంగా నిలవనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను హోంమంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబులతో కలిసి పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించి, పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమం ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. 16వ తేదీన జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని హోంమంత్రి తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఈ నియామకాలు కీలకమని అధికారులు పేర్కొన్నారు. కొత్తగా విధుల్లోకి వచ్చే కానిస్టేబుళ్లు క్రమశిక్షణతో, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని కార్యక్రమం ద్వారా స్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు.

## డబ్బులు పంచుతున్న కాంగ్రెస్ నాయకులను ఇంట్లో వేసి తాళం వేసిన ప్రజలు

**తొవ్వ డెస్క్, డిసెంబర్ 13**



వనపర్తి జిల్లా మదనాపురం మండలం గోపన్న పేటలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు డబ్బులు పంచుతుండగా కాంగ్రెస్ నాయకులను పట్టుకొని ఇంట్లో వేసి తాళం వేసిన ఎస్సీ కాలనీ వాసులు ఏకగ్రీవం చేద్దామనుకుంటే కావాలని ఒక్క కుటుంబమే ఉన్న వ్యక్తికి కాంగ్రెస్ తరపున టికెట్ ఇచ్చి, డబ్బులతో గెలవాలని చూస్తున్నారని మాదిగ వర్గం ప్రజలు తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేస్తు ఈ పని చేశారు ఈ ఘటన తెలుసుకున్న పోలీసులు తాళం తీసి కాంగ్రెస్ నాయకులను విడిపించి పంపించి వేశారు.

## లక్కాకుల కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శ..

**కేసముద్రం(వి) -కేసముద్రం మున్సిపాలిటీ**



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన లక్కాకుల సత్యనారాయణ తండ్రి లక్కాకుల ఐలయ్య 106 సంవత్సరాల వయోవ ృద్ధుడు ఇటీవల మరణించగా విషయం తెలుసు కున్న సమ్మిగౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.. ఈకార్యక్రమంలో లక్కాకుల సత్యనారాయణ, వం శీ, అనిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్ కూరనగేష్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు



**కిష్టాపురం - కేసముద్రం మున్సిపాలిటీ**
కిష్టాపురం కేసముద్రం మున్సిపాలిటీ కి చెందిన కేసముద్రం మండలం సీనియర్ ఫోటో గ్రాఫర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కూర? నగేష్ గారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు..అనంతరం కూర? నగేష్ ఫోటో కి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# గ్రామస్థుల నుంచి డబ్బులు వసూలు చేసిన సర్పంచ్ అభ్యర్థి

**- నల్గొండ జిల్లాలో విచిత్ర ఘటన - ఓటమి తట్టుకోలేక డబ్బుల వసూలు - దేవుడి ఫొటోతో ఊరంతా తిరుగుడు**



**నల్గొండ జిల్లా, డిసెంబర్ 13**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికల వేడి ఇంకా చల్లారకముందే నల్గొండ జిల్లాలో ఒక విచిత్ర ఘటన చోటుచేసుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఓ అభ్యర్థి, ఎన్నికల ముందు గ్రామస్థులకు ఇచ్చిన డబ్బులను తిరిగి వసూలు చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నార్కట్‌పల్లి మండలం ఔరవాని గ్రామంలో ఈ ఘటన జరిగింది. ఔరవాని గ్రామానికి చెందిన కల్లూరి బాలరాజు బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచాడు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన జక్కల పరమేశ్‌తో ప్రధాన పోటీ నెలకొంది. రెండు రోజుల క్రితం జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో పరమేశ్, బాలరాజుపై సుమారు 450 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించాడు. ఈ ఎన్నికల్లో బాలరాజు దాదాపు రూ.10 లక్షల వరకు ఖర్చు చేసినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఓటమి తేడా ఎక్కువగా ఉండటంతో తీవ్ర నిరాశకు గురైన బాలరాజు, తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన డబ్బులు తిరిగి తీసుకోవాలని నిర?యించుకున్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయి ఉంటే వదిలేసేవాళ్లమని, కానీ భారీ ఆధిక్యంతో ఓటమి రావడంతో ఇలా చేయాల్సి వచ్చిందని వారు వ్యాఖ్యానించారు. బాలరాజు ఒక చేతిలో దేవుడి ఫొటో పట్టుకుని గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, తనకు ఓటు వేసినవారు దేవుడిపై ప్రమాణం చేసి చెప్పాలని, లేదంటే ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఈ విధంగా పలువురు గ్రామస్థుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న ఈ సంఘటన గ్రామ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది.

# పంచాయతీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఈటల రాజేందర్

**- అధికార పార్టీకి అనుకూలంగానే స్థానిక ఎన్నికలు**

**- 50 శాతం సీట్లు కూడా గెలవలేకపోయిన కాంగ్రెస్ - ప్రజా సమస్యలకన్నా ఈవెంట్లకే ప్రాధాన్యం: ఈటల**



**హైదరాబాద్, డిసెంబర్ 13**
తెలంగాణలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకే అనుకూలంగా ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 50 శాతం సీట్లు కూడా గెలవలేకపోయిందని విమర్శించారు. గెలిచిన అభ్యర్థుల్లో చాలామందిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఈటల ఆరోపించారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై ఎంత విముఖత ఉందో స్థానిక ఎన్నికల ఫలితాలే స్పష్టంగా చూపిస్తున్నాయని అన్నారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయానికి అద్దం పడుతున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టాలని ఈటల డిమాండ్ చేశారు. సింగరేణి క్వార్టర్ల మరమ్మతులకు, ఉద్యోగులకు వేతనాలు చెల్లించడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, అదే సింగరేణి డబ్బులతో రూ.100 కోట్ల ఖర్చుతో ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహిస్తోందని మండిపడ్డారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చుతున్నారని, కానీ పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని ఈటల తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను పక్కన పెట్టి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఉప్పల్ స్టేడియంలో మెస్సీతో ఫుట్‌బాల్ ఆడటానికే ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని వ్యాఖ్యానించారు.

# వాట్సాప్ గ్రూపుల్లో పెట్టుబడి పేరుతో మోసాలు

**- తెలంగాణ పోలీసులు హెచ్చరిక**

**- డీప్‌ఫేక్ సెలబ్రిటీ వీడియోలతో నమ్మించే ప్రయత్నం - లాభాల ఆశలో పడి డబ్బులు కోల్పోవద్దని సూచన**

**హైదరాబాద్, డిసెంబర్ 13**
అతి ఇన్వెస్ట్‌మెంట్ టిప్స్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలపై తెలంగాణ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో పెట్టుబడుల పేరుతో నకిలీ గ్రూపులు సృష్టించి, అమాయకులను మోసగాళ్లు లక్ష్యంగా చేసుకుంటున్నారని హెచ్చరించారు. అధిక లాభాలు వస్తాయంటూ నమ్మించి డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. ఈ మోసాల్లో భాగంగా ప్రముఖుల డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ ట్రేడింగ్ యాప్ లింకులు పంపిస్తూ విశ్వాసం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని పోలీసులు వెల్లడించారు. మొదట చిన్న మొత్తాలకు లాభాలు చూపించి, ఆ తర్వాత పెద్ద మొత్తాలు పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెడుతున్నారని తెలిపారు. ఒకసారి డబ్బులు పంపితే ఆ తర్వాత సంప్రదింపులు పూర్తిగా కట్ చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రోబో ట్రేడింగ్, క్రిప్టో, స్టాక్ మార్కెట్ టిప్స్ అంటూ రోజుకు భారీ లాభాలు వస్తాయని చెప్పడం పూర్తిగా మోసమేనని పోలీసులు స్పష్టం చేశారు. ఎవరైనా ఆన్‌లైన్‌లో పెట్టుబడి అవకాశాలు సూచిస్తే, వాటి నిజానిజాలు




పూర్తిగా పరిశీలించకుండా డబ్బులు పెట్టవద్దని సూచించారు. తెలియని లింకులు, యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని హెచ్చరించారు. ఇలాంటి సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తెలంగాణ పోలీసులు సూచించారు. అధిక లాభాల ఆశలో పడి మోసపోవద్దని, జాగ్రత్తే రక్ష అని మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం

**- శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం**

**- మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ నేతల హాజరు**

**- రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్న పర్యటన**





**హైదరాబాద్, డిసెంబర్ 13**
లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. రాహుల్ గాంధీ రాష్ట్ర పర్యటనకు రావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. విమానాశ్రయంలో జరిగిన స్వాగత కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సహా పలువురు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ, సామాజిక పరిణామాల నేపథ్యంలో రాహుల్ గాంధీ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ పరంగా కీలకంగా మారిన ఈ పర్యటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

**అమల్లోకి స్టేజ్-3 ఆంక్షలు**

**డేంజర్ బెల్స్ మోగుతున్న గాలి నాణ్యత**

**జీఆర్ఏపీ స్టేజ్-3 అమలు.. కఠిన ఆంక్షలు**

**పొగమంచుతో దృశ్యమానత తగ్గింపు**



**ఢిల్లీ, డిసెంబర్ 13**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. గాలి నాణ్యత రోజురోజుకూ మరింత క్షీణిస్తోంది. శనివారం ఉదయం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో 18 మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ స్థాయిలు 400కు పైగానే నమోదయ్యాయి. మొత్తం ఢిల్లీ నగర ఓవరాల్ ఏక్యూఐ 387గా ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పరిస్థితి మరింత దిగజారకుండా ఉండేందుకు కఠిన చర్యలు చేపట్టారు. తీవ్ర కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీ%--%ఎన్సీఆర్‌లో జీఆర్ఏపీ స్టేజ్-3 ఆంక్షలను అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అనవసర నిర్మాణాలు, కూల్చివేత పనులు, రాత్రివేళ క్రషింగ్, మైనింగ్ కార్యకలాపాలపై నిషేధం విధించారు. డీజిల్‌తో నడిచే పాత వాహనాలకు ఢిల్లీలోకి ప్రవేశం నిరోధించారు. కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో మాత్రమే పనిచేయాలని సూచించగా, విద్యాసంస్థలు హైబ్రిడ్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఐదో తరగతి వరకు విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని సూచించింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గణాంకాల ప్రకారం వజీర్‌పూర్‌లో అత్యధికంగా 443 ఏక్యూఐ నమోదైంది. జహంగీర్‌పురి, వివేక్ విహార్, రోహిణి, ఆనంద్ విహార్, అశోక్ విహార్ వంటి అనేక ప్రాంతాల్లోనూ కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎన్సీఆర్ పరిధిలోని ఘజియాబాద్, నోయిడాల్లో కూడా ఏక్యూఐ 422గా నమోదైంది. కాలుష్య ప్రభావంతో పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలుష్యానికి తోడు దట్టమైన పొగమంచు నగరాన్ని కమ్మేయడంతో దృశ్యమానత గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విమానాశ్రయం ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోనూ పొగమంచు పరిస్థితులు నెలకొన్నాయి. వాయు నాణ్యత ప్రమాణాల ప్రకారం 401 నుంచి 500 మధ్య ఏక్యూఐ ఉంటే ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీ ఆ స్థాయికి చేరువలో ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# పార్లమెంట్ దాడి అమరవీరులకు నివాళులు అర్పించిన ప్రధాని మోదీ

**2001 దాడిని గుర్తు చేసుకున్న దేశం**

**అమరవీరుల ధైర్యాన్ని స్మరించిన ప్రధాని**

**త్యాగాన్ని ఎన్నటికీ మరవమన్న సందేశం**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 13**
2001లో భారత పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు అర్పించిన అమరవీరులను దేశం ఈ రోజు స్మరించుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ దుర్మార్గపు దాడి సందర్భంగా తమ ప్రాణాలను లెక్కచేయకుండా దేశ భద్రత కోసం నిలబడ్డ భద్రతా సిబ్బంది త్యాగాన్ని ఆయన కొనియాడారు. ఆ రోజు వారు చూపిన ధైర్యం, అప్రమత్తత, విధి పట్ల నిబద్ధత అసాధారణమని ప్రధాని పేర్కొన్నారు. భారీ ప్రమాదం ఎదురైన వేళ దేశాన్ని కాపాడేందుకు వారు చూపిన సాహసం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మోదీ వ్యాఖ్యానించారు. వారి అప్రమత్తత వల్లే ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన పార్లమెంట్‌ను కాపాడగలిగామని ఆయన గుర్తు చేశారు. ఆ ఘటన దేశ భద్రత ఎంత కీలకమో మరోసారి చాటిందని తెలిపారు. అమరవీరుల త్యాగం దేశానికి శాశ్వత ప్రేరణగా నిలుస్తుందని ప్రధాని అన్నారు. భారతదేశం వారి అత్యున్నత బలిదానానికి ఎప్పటికీ ఋణపడి ఉంటుందని స్పష్టం చేశారు. వారి సేవలు, త్యాగాలను భవిష్యత్ తరాలు సైతం స్మరించుకుంటాయని తెలిపారు. పార్లమెంట్ దాడి సందర్భంగా ప్రాణాలు అర్పించిన వారి స్మృతికి దేశం తలవంచి నమస్కరిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని ఆయన సందేశమిచ్చారు.

# నూతన సంవత్సర వేడుకలపై హైదరాబాద్ పోలీసుల కఠిన మార్గదర్శకాలు

- స్టార్ హెూటళ్లు, పబ్‌లు, క్లబ్బులకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- శబ్ద నియంత్రణ, సీసీటీవీ, భద్రతపై స్పష్టమైన ఆదేశాలు
- డ్రంక్ డ్రైవింగ్, మత్తు పదార్థాలపై జీరో టాలరెన్స్



**హైదరాబాద్, డిసెంబర్ 13**

డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నుంచి జనవరి 1, 2026 వరకు జరిగే నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ స్టార్ హెూటళ్లు, పబ్‌లు, క్లబ్బులు, బార్లు, రెస్టారెంట్ల నిర్వహణలకు కఠిన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజల భద్రత, శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ ద ృష్ట్యా ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. టికెట్‌తో నిర్వహించే కార్యక్రమాలు రాత్రి 1 గంట వరకు కొనసాగాలంటే కనీసం 15 రోజుల ముందే పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతి పొందాలని ఆదేశించారు. అన్ని ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాల్లో రికార్డింగ్ సౌకర్యంతో కూడిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సరిపడా సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. దుస్తులు, న ృత్యాలు, ప్రదర్శనల్లో మర్యాద పాటించాలనీ, అసభ్యత, నగ్నత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో శబ్ద వ్యవస్థలను రాత్రి 10 గంటలకే నిలిపివేయాలని, ఇండోర్ హాళ్లలో మాత్రమే రాత్రి 1 గంట వరకు అనుమతిస్తూ శబ్దస్థాయి 45 డెసిబెల్స్ దాటకూడదని తెలిపారు. ఆయుధాలు, మత్తు పదార్థాలు, నార్కోటిక్ డ్రగ్స్ పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. మైనర్లు పబ్‌లు, బార్లు, జంటల కార్యక్రమాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. అనుమతించిన సామర్థ్యానికి మించి టికెట్లు విక్రయించకూడదని, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు. మద్యం విక్రయం ఎక్సైజ్ శాఖ అనుమతించిన సమయానికి మాత్రమే పరిమితమవ్వాలని తెలిపారు. మత్తులో ఉన్న కస్టమర్లను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు డ్రైవర్లు లేదా క్యాబ్ సదుపాయం కల్పించడం పబ్‌లు, బార్ల బాధ్యతగా పేర్కొన్నారు. పటాకులు, ఫైర్‌వర్క్స్ ప్రదర్శన పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. అలాగే, డ్రంక్ డ్రైవింగ్ నేరమని, రక్తంలో ఆల్కహాల్ పరిమితి 30 మిల్లీగ్రాములు మించితే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. మత్తులో వాహనం నడిపితే రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ లేదా రద్దు వంటి శిక్షలు ఉంటాయని వెల్లడించారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులపై చర్యలు తప్పవని తెలిపారు. మహిళల భద్రతకు షీ టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ చేస్తాయని, మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కార్యక్రమంలో 'డిజిగ్నేటెడ్ డ్రైవర్' కాన్సెప్ట్‌ను వివరించి, మద్యం సేవించని వ్యక్తి ఇతరులను సురక్షితంగా ఇంటికి చేర్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ మార్గదర్శకాలను ప్రవేశ ద్వారాల వద్ద, కార్యక్రమ ప్రాంగణంలో స్పష్టంగా ప్రదర్శించాలని హైదరాబాద్ పోలీసులు ఆదేశించారు.

# ఓటర్ మహాశయులారా ఆలోచించి నిర్ణయం తీసుకోండి

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తుకారాం నాయక్**

**బిబిపనిచేసే సత్తా ఉన్న నాయకుడు అభివృద్ధి చేస్తాడు ఆదరించండి**

**బిబిప్రజల సొమ్ము తినని నాయకుడు బాధలు బందాలు లేవు**

**డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 13,**

శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ప్రళయ రుద్రుడు ఉన్న ఊరు ఈ ఊరి ప్రజలు చైతన్యవంతులు ఎవరి చేతిలో మోసపోరు అనుకుంటాము కానీ మోసపోతూనే ఉంటారు అది టిఆర్ఎస్ పార్టీ చేతిలో అని డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు, శనివారం మండల కేంద్రంలో ఈనెల 17న జరిగే పంచాయతీ ఎన్నికల సందరరేగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బానోతు తుకారం నాయక్ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామ పంచాయతీ అభివ ృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. నీతిమంతుడు బాధలు బందీలు లేవు వారి పిల్లలందరూ సెటిల్ అయ్యారు ప్రజాసేవకే అంకితం అయ్యిండు గ్రామ సర్పంచి పదవి గతంలో నిర్వర్తించిన అనుభవం ఉంది ఇలాంటి అనుభవజ్ఞుడికి అవినీతి మరకలేని వ్యక్తికి ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని ఐదు సంవత్సరాల్లో అభివ ృద్ధి పథంలో నడిపిస్తాడని ఆయనకు అండగా నేను ఉంటానని ఎన్ని కోట్ల రూపాయలు నిధులైన ఇస్తానని అన్నారు. టిఆర్ఎస్ మాటల్లో పడి మోసపోకండి గ్రామాన్ని ఆగం చేయమాకండి అని అన్నారు. 40 సంవత్సరాల నుంచి పాలిస్తూనే ఉన్నారు కురవి ఎక్కడైనా అభివ ృద్ధి చెందిందా అనేది నమ్మగర ేసత్యం. గత ప్రభుత్వంలో మంత్రి, ఎమ్మెల్యే , ఎంపీ, ముగ్గురు ఉన్నారు ఎవరైనా కురవి గ్రామాన్ని అభివ ృద్ధి చేశారా అని ఆయన ఘాటుగా అన్నారు. కెసిఆర్ గుడికి 5 కోట్ల రూపాయలు ఇస్తే ఎటుపోయినయీ రూపాయలు అని ప్రశ్నించారు. సత్రాలు కట్టించారు వర్షం వస్తే లోడ ల్లోడే అని అన్నారు. ప్రళయ రుద్రుడు ఉన్న ఊరు ఒకసారి గట్టిగా ఆలోచించి నిర?యం తీసుకోండి ఆశ మాసిగా నిర?యం తీసుకోమాకండి గట్టి నిర?యం తీసుకొని తుకారం నాయక్ తుకారం నాయక్ కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి అని తెలిపారు, ఆయన వెంట రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, నియోజకవర్గ కోఆర్డినేటర్ జిల్లా సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి అవిర మోహన్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, ఎర్ర నాగేశ్వరరావు, సోమిశెట్టి శ్రీనివాస్, బెడద వీరన్న, బాదే వీరభద్రం, కోరి? అనిల్, మహిళలు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# సర్పంచిగా గెలిపించండి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా..

**ఈ ఒక్కసారి ఒక్క ఓటు వేసి గెలిపించండి,**

**ఎమ్మెల్యే అండ తోటి అభివృద్ధి పనులు చేపిస్తా,**

**జిల్లా నాయకులు మండల నాయకుల ఆశీస్సులు నాకు ఉన్నాయి,**

**సర్పంచ్ అభ్యర్థి తవణం శైలజ సుఖేందర్ రెడ్డి,**



ఈనెల 17న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా తవణం శైలజ సుఖేందర్ రెడ్డి బాలు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామం ఓటర్ మహాశయులను వేడుకుంటున్నట్లు తెలిపారు. శనివారం తొవ్వ ప్రతినిధితో ఆయన జిల్లా సీనియర్ నాయకులు బండి లక్ష్మారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి లతో కలిసి మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధికి నిరంతరం కట్టుబడి ఉండి పనిచేస్తానని అన్నారు. డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ సహాయ సహకారంతో పేదవానికి ఇల్లు తీసుకోవచ్చి ఇచ్చే బాధ్యత నాది అని ఆయన ఘంటాపథంగా తెలిపారు, గ్రామ సర్పంచిగా నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఎమ్మెల్యే ఆశీస్సులతో గ్రామ అభివ ృద్ధికి ఎక్కువ నిధులు తీసుకొచ్చి పనిచేస్తానని అన్నారు. ప్రస్తుతం ఇల్లు వచ్చిన వారు కూడా నాకు మద్దతు ఇవ్వాలని మీకు ఇంటి పిల్లలు రాకపోతే నాది బాధ్యత అవసరం అయితే ఎకరం పొలం అమ్మి అయిన సరే మీకు ఇంటి బిల్లులు ఇస్తా అని ఆయన ఇల్లు నిర్మించుకునే వారికి భరోసా కల్పించారు, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే తోటి కానీ, సమాచార శాఖ గ ృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఇండ్లు తీసుకొచ్చి పేదలైన మీ అందరికీ నీళ్లు ఇచ్చే బాధ్యత నాది అని ఆయన మరోసారి తెలిపారు. మంది మాటలని ఆగం కామాకండి ఫుట్ బాల్ గుర్తుకు ఓటెయ్యండి గెలిపించండి అని ఆయన ఓటర్లను కోరారు. జిల్లా సీనియర్ నాయకులు మండల సీనియర్ నాయకులు మండల నాయకులు ఆశీస్సులు మెండుగా ఉన్నాయని నేను అయ్యగారి పెల్లి సర్పంచి అభ్యర్థిగా గెలిచి వారందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేను మరోసారి మన గ్రామానికి తీసుకొచ్చి అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయించుతానని పనులు త్వరలో పూర్తి చేపిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దూదిమట్ల లింగయ్య, సీనియర్ నాయకులు వేమిశెట్టి ప్రసాద్, ఎండి మహమ్మద్ భాష, నల్లు మధుసూదన్ రెడ్డి, తవణం నాగిరెడ్డి, బొల్లు వెంకన్న, చిట్టపరెడ్డి రాంరెడ్డి, శ్రీపాద పూరా?చారి, బజ్జూరి చైతన్య రెడ్డి, బుడిగా పిచ్చయ్య. దూదిమట్ల రవి, తవణం శ్రీముఖ రెడ్డి, బండారు నరేందర్, బుర్ర సమ్మయ్య, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఎన్నికల నిబంధనలు అందరు పాటించాలి

**సీఐ రవి కుమార్**



**బయ్యారం,తోవ్వ,డిసెంబర్ 13**

మండలంలో నేడు జరిగే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు,రాజకీయ పార్టీల నాయకులు తప్పకుండ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని గార్ల బయ్యారం సీఐ రవికుమార్ శనివారం మీడియాతో అన్నారు.అభ్యర్థులు,పోలింగ్ ఏజెంట్లు,ఓటర్లు నిబంధన ప్రకారం పోలింగ్ స్టేషను లోపలికి సెల్ ఫోన్ లను తీసుకెళ్లకూడదని,పోలింగ్ స్టేషన్ వద్ద ఓటర్లు క్రమపద్ధతిలో 'క్యూ' పద్ధతిని పాటించవలెనని,పోలింగ్ స్టేషన్ కి 200 మీటర్ల లోపు ఉన్న ఇండ్లలో ఆ ఇంటికి సంబంధించిన కుటుంబ సభ్యులు మాత్రమే ఉండాలని,ఇతరులు ఎవరు గాని ఉండకూడదని,అలాగే ఆ ఇండ్లలో ఆ ఇంటి ముందు పరిసరాల్లో ఏ పార్టీకి సంబంధించిన ప్రచారాలు గాని, జెండాలు కానీ,గుర్తులు ఉండకూడదన్నారు.అలాగే 200 మీటర్ల లోపు షాపులు మూసివేయాలని,163 (144)బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్నందున 200 మీటర్ల అవతల గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు. ఓటు వేసిన వెంటనే పోలింగ్ స్టేషన్ వదిలి వెళ్ళిపోవాలని,బయట గుంపులుగా ఉండరాదు.ఓటు వినియోగించుకునేవారు విధిగా ఎలక్షన్ కమిషన్ వారు సూచించిన గుర్తింపు కార్డులను వెంట తీసుకువెళ్లాలన్నారు. ఎవరుగాని,ఎవరిని రెచ్చగొట్టే మాటలు సంభాషణలు, దూషణలు చేసుకోకూడదు.దొంగఓట్లు వేయకుండా,ఓటరు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని,ఎవరి ప్రలోభాలకు గాని, బెదిరింపులకు గాని లొంగకూడదని సీఐ రవి కుమార్ అన్నారు.

## ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి డిసెంబర్ 13**

రామన్నపేట మండలం లో రెండో విడత గ్రామా పంచాయతి ఎన్నికలు ఈనెల 14 ఆదివారం జరుగుతున్న నేపథ్యం లో ఎన్నికల ద ృశ్యా మండలంలో గల 8 రూట్ లలో, 23 గ్రామ పంచాయతిలలో 203 పోలింగ్ స్టేషన్ లలో బందోబస్త్ నిర్వహించటానికి వచ్చిన 200 సివిల్ పోలీసు లు,100 మంది ఆర్మ్ సిబ్బంది కి బందోబస్త్ ను వేసి ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారం విధులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యదాద్రి భువనగిరి అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ , చౌటుప్పల్ ఎసిపి మధుసూదన్ రెడ్డి , రామన్నపేట సి ఐ వెంకటేశ్వర్లు , రామన్నపేట్ ఎస్సై డి. నాగరాజు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచార రోడ్ షోలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**-కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాని పాటి అనిత వెంకటేష్ వార్డు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే యువకులకు క్రికెట్ మినీ స్టేడియం ఏర్పాటు చేస్తా**

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**




**తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నండిసెంబర్ 13:**



మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల్లో సందరరేగా ఆరుట్ల గ్రామంలో శుక్రవారంరాత్రి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్ వార్డు అభ్యర్థుల కు మద్దతుగా రోడ్ షోలో పాల్గొని ప్రచారం చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజాపాలన చేస్తుంది అన్నారు ఆరుట్ల గ్రామంలో 50 ఇందిరమ్మఇండ్లు ఇచ్చాం రేషన్ కార్డు లేని ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చాం డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం అన్నారు గ్రామం మరింత పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చెందాలంటే జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మానిపా టి అనిత వెంకటేష్ వార్డు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారుఈ కార్యక్రమంలోమంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ సర్పంచ్ లు సుంకరి పాండరీ నాథ్ గౌడ్ కొంగర విష?వర్ధన్ రెడ్డి ఆనంగళ్ళ యాదయ్య ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావులభాష కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

